# ఒక్క అడుగు మాతో వేయండి.. గ్రామాన్ని అభివృద్ధి దిశగా అడుగులేపిద్దాం..

- వీరన్నపేట సర్పంచ్ అభ్యర్థి ఎలికట్టే శైలజ శివ శంకర్ గౌడ్

**చేర్యాల, డిసెంబర్ 3 (సిద్దిపేట పవర్)**



చేర్యాల మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన ఎలికట్టే శైలజ శివ శంకర్ గౌడ్ సర్పంచ్ అభ్యర్థి గా ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పేదింటి ఆడ బిడ్డ ల పెళ్లిళ్లకు పుస్తె మట్టెలు అందించడం, పేదవారు చనిపోతే ఆర్థిక సాయం అందించడం, ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు (కళ్యాణ లక్ష్మి, CMRF చెక్కులు, LOC లు) అర్హులైన వారికి అందించడం, గ్రామాల్లో CC రోడ్లు వేయించడం, నీళ్ళ సమస్యలు తీర్చడం, ఇలా ఎన్నో రకాల సేవలు గ్రామ ప్రజలకు తీర్చామని చెప్పారు ..ఈ ఒక్కసారి వారికి ఓటు వేస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని శైలజ శివ శంకర్ గౌడ్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

# ఎమ్మెల్సీ యాదవ రెడ్డి నీ కలిసిన దౌలాపూర్ బీ ఆర్ యస్ అభ్యర్థి కేశమైన మహేందర్ యాదవ్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతి-నిధి :**



జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామ బీ ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి కేశమైన మహేందర్ యాదవ్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి తో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డినీ కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఆశీస్సులుతో బీ ఆర్ యస్ యస్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా బలపరిచిన అభ్యర్థి గా మాజీ సీఎం కేసీఆర్ పదేళ్లు లో చేసిన సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని తెలిపారు.వారి తో పాటుగా బీ ఆర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి మధు మాజీ ఉపసర్పంచ్ జూపల్లి భాస్కర్ బొల్లు ఇల్లయ్య యాదవ్ ముక్కెర నాగరాజు గోదల భాస్కర్ రెడ్డి ఈరమైన దేవేందర్ జూపల్లి నర్సింలు కేశపురం పెద్దులు రాగుల రాజు ముక్కెర రాములు బొల్లు మహేష్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జిల్లాలోనే గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా నిలుపుతా

- దౌలాపూర్ గ్రామ బీ ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి కేశమైన మహేందర్ యాదవ్గా
- మానికి డబ్బుల్ రోడ్డు జగదేవపూర్ నుండి రాజాపేట క్రాసింగ్ వరకు నిర్మాణం
- గజ్వేల్ ప్రజ్ఞాపూర్, యాదగిరి గుట్ట,రాణింగంజ్ మూడు బస్సు డిపోల నుండి బస్సు సౌకర్యం కలిపిస్తాం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**



జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామ బీ ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి కేశమైన మహేందర్ యాదవ్ గ్రామ అభివృద్దే తమ జీవిత లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో అయన మాట్లాడుతూ జిల్లాలలో గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా అభివృద్ధి లో నిలుపుతా గ్రామం అభివృద్ధికి నోచుకోని దుస్థితి, గ్రామ అభివృద్ధి జగదేవపూర్ నుండి రాజాపేట క్రాసింగ్ రోడ్డు వరకు రోడ్డును డబ్బుల్ రోడ్డు వేసే విధంగా కృషి చేస్తా గ్రామ ప్రజల సమస్యలు ఏమి ఎదురైనా ఒక చదువుకున్న వ్యక్తిగా త్వరిత గతిన పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తా గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఎన్ని ఇబ్బందులకు గురి కావలసి వస్తోందో నేను చిన్ననాటి నుండి గమనిస్తున్నాని గ్రామానికి బస్సు సౌకర్యం గజ్వేల్ ప్రజ్ఞాపూర్, రాణిగంజ్ యాదగిరి గుట్ట డిపో ల బస్సులు నడిచేటటుగా కృషి, గ్రామ ప్రజలకు తమ కుటుంబంలో ఒక కొడుకుగా ఒక తమ్మునిగా పెద్ద కొడుకుగా అక్క చెల్లమ్మలకు అన్నగా బాధ్యత లు తీసుకోని సమస్య ల పరిష్కారముకు కృషి చేస్తానని అన్నారు.అదే విధంగా గ్రామాన్ని పచ్చదనం పరిశుభ్రత చేపట్టి పారశుధ్యం లో గ్రామాన్ని జిల్లాలో ఉత్తమ గ్రామంగా నిలుపుతానని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు సబ్బండ వర్గాలకు అండగా ఉంటానని పేర్కొన్నారు. తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని ఆశీర్వదిస్తారని కోరారు.

# హిందూ దేవుళ్ళ పై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు సరికాదు

- క్షమాపణ చెప్పాలి
- బీజేపీ నాయకురాలు రాజేశ్వరి

**సికింద్రాబాద్, డిసెంబర్ 03 (సిద్దిపేట పవర్ ):**



హిందూ దేవీదేవతలను అవమానించేలా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని హిందువులకు క్షమాపణ చెప్పాలని బీజేపీ ఓబీసీ మోర్చా రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు హిందూ వ్యతిరేకత కొత్తేమీ కాదని, పీసీసీ సమావేశంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆమె విమర్శించారు. హిందువుల ఆహారపు అలవాట్లు, సంప్రదాయాలపై మాట్లాడిన ముఖ్యమంత్రి ఇతర మతాల ఆచారాలపై ఒక్క మాట కూడా చెప్పలేదని ప్రశ్నించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ఈ వ్యాఖ్యలు చేశారని ఆరోపించిన ఆమె, గతంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కూడా దేవతలను హింసతో ముడిపెట్టి మాట్లాడిన విషయంలో ప్రజలు ఇప్పటికీ మరువలేదని అన్నారు. హిందువుల సహనం బలహీనత కాదని, ఈ వ్యాఖ్యల ప్రభావం స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పై స్పష్టంగా కనిపిస్తుందని రాజేశ్వరి హెచ్చరించారు.

# బస్తీల పర్యటనలో వెలుగు చూసిన సమస్యలపై సీఈవో తో ఎమ్మెల్యే భేటి

- కంటోన్మెంట్ సీఈవో తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పలు అంశాలపై చర్చ..

**సికింద్రాబాద్, డిసెంబర్ 03 ( సిద్దిపేట పవర్ ):**



కంటోన్మెంట్ బోర్డు సీఈవో అరవింద్ కుమార్ ద్వివేది ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో కలిసి పలు విషయాలపై చర్చించారు.ముఖ్యంగా బస్తీల పర్యటన సందర్భంగా తన దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ఈనెల 10 వ తేదీన నిర్వహించనున్న కంటోన్మెంట్ వాణి కార్యక్రమంలో సీఈవో తో పాటు బోర్డు అధికారులందరూ పాల్గొని ప్రజలు అందించే వినతులను స్వీకరించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు . అలాగే నియోజకవర్గంలో చేపట్టవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకువచ్చిన అన్ని విషయాలపై దృష్టి సారిస్తానని, కంటోన్మెంట్ వాణి కార్యక్రమంలో అందరం తప్పకుండా పాల్గొంటామని సీఈవో చెప్పారు

# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

- తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో
- నేలమ్మ, సిసి స్వచ్ఛమ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఘన సన్మానం

**నంగునూరు, డిసెంబర్ 3 (సిద్దిపేట పవర్)**




డిసెంబర్ 3న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ను సిద్దిపేట పట్టణ కేంద్రంలో తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిజిడిజేఏసీ నాయకులు మాట్లాడుతూ... సిద్దిపేట పట్టణ కేంద్రంలోని లార్డు స్వచ్ఛంద సంస్థ పట్టణ నిరాశ్రయుల ఆశ్రయ కేంద్రం లో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ, అలాగే అంగన్ బడి సెంటర్ల లో కూడా పిల్లలకు బట్టలు, పండ్లు పంపిణీ చేశామని అన్నారు. 1976లో ఐక్యరాజ్య సమితి 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరంగా ప్రకటించింది అన్నారు. 1983 నుండి 1992 వరకు ఐక్యరాజ్య సమితి వికలాంగుల దశాబ్దంగా ప్రకటించింది అని తెలిపారు. 1992లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఈ దినోత్సవం మొదలై, 1998 నుండి ప్రతి సంవత్సరం అన్ని దేశాలు ఈ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి అని తెలిపారు. అనంతరం నేలమ్మ, సిసిసి స్వచ్ఛంద సంస్థ వారు పాల్గొని తెలంగాణ దివ్యాంగుల యాక్షన్ కమిటీ (టిజిడిజేఏసీ) నాయకులు చేస్తున్నటువంటి సేవలకు గాను అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని దివ్యాంగులకు శాలువలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీడిజేఏసీ అధ్యక్షులు పిడిచేటి నారాయణ, గౌరవ అధ్యక్షులు పిల్లి అంజయ్య, గౌరవ సలహాదారులు బొంగోని శ్రీశైలం గౌడ్, ఉపాధ్యక్షులు గంధమల్ల జగన్, ప్రధాన కార్యదర్శి విష్ణు, బాబు, దుర్గయ్య, జింక యాదగిరి, శ్రీనివాస్, మహిళా విభాగం ఆకారం రాణి, సువర్ణ, నేలమ్మ సిసిసి స్వచ్ఛంద సంస్థ శ్వేత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నేను మీ అందరి వాడిని ఒక్క అవకాశం ఇవ్వండి

- బీ ఆర్ యస్ సర్పంచ్ అభ్యర్థి పనుగట్ల శ్రీనివాస్ గౌడ్జ
- గదేవపూర్ గ్రామ ప్రజలందరికి పాదాభివందనం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**




జగదేవపూర్ గ్రామ ప్రజలందరికీ నా పాదాభివందనాలు నేను మీ పనగట్ల శ్రీనివాస్ గౌడ్ జగదేవపూర్ గ్రామ పంచాయితీ ఎన్నికలలో బి ఆర్ యస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పార్టీ పెద్దల ఆదేశాల మేరకు కార్యకర్తల అందరి దీవెనలతో పోటీ చేసే అవకాశం వచ్చింది. నేను మీ అందరివాడిని.నాకు ఒక్క అవకాశం ఇస్తే,మీ కుటుంబ సభ్యుడిగా, మీ అందరి కష్ట సుఖాల్లో భాగస్వామి అవుతాను. నా అక్క చెల్లెళ్ళకు,నా అన్నదమ్ములకు,యువతకు,పెద్దలందరికీ అనుక్షణం అందుబాటులో ఉంటాను. గ్రామ పరిశుభ్రత పచ్చదనం ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా మౌళిక సదుపాయాల మీద దృష్టి పెడుతూ పని చేస్తాను.మీకు తోడుగా నీడగా ఉంటూ పని చేస్తాను.మంచి ఎంత వరకు చేయాలో,ఎన్ని విధాలుగా చేయాలో, ఎన్ని రకాలుగా చేయాలో అన్ని రకాలుగా చేస్తాను. దయచేసి నన్ను నమ్మి నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. మీరు ఇచ్చే ఈ ఒక్క అవకాశం జగదేవపూర్ అభివృద్ధికి దిశా దశ మార్పుకి మార్గదర్శకం " కులమతాలకు,పార్టీలకు,చిన్నపెద్ద తేడాలేకుండా,పేద ధనిక తారతమ్యం లేకుండా మీ మనిషిగా మీ శ్రీనన్నగా*,మీలో ఒకడిగా ఉంటూ మీ వాడిలా పని చేస్తాను.దయ చేసి ఒక్క సారి ఆలోచించి నాకు మీ అమూల్యమైన ఓటు వేస్తారని ప్రార్థిస్తున్నాను.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెంటల్ హెల్త్ పై విద్యార్థులకు అవగాహన

- లయన్స్ క్లబ్ గజ్వేల్ స్నేహ ఆధ్వర్యంలో మెంటల్ హెల్త్ పై విద్యార్థులకు మోటివేషన్ క్లాస్
- భారత్ గ్యాస్ ఏజెన్సీ సంజయ్ గుప్తా సాయంకాలం విద్యార్థులకు స్నాక్స్ అందజేత

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి**




ప్రభుత్వ జూనియర్ కళాశాల జగదేవపూర్ లో లయన్స్ క్లబ్ గజ్వేల్ స్నేహ ఆధ్వర్యంలో బుధవారం మెంటల్ హెల్త్ పై విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ లైన్స్ క్లబ్ స్నేహ వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మెంటల్ హెల్త్ పై అనేక విషయాలు తెలియజేశారు. విద్యార్థుల యోగా ప్రాణాయామం లాంటి అలవాటు చేసుకుని చదువుపై ఏకాగ్రత పెంచుకోవచ్చని చక్కని క్రమశిక్షణ తో ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చునీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా లయన్స్ క్లబ్ సిద్దిపేట జిల్లా రీజినల్ చైర్మన్ జగదేవపూర్ భారత్ గ్యాస్ ఏజెన్సీ అధినేత సంజయ్ గుప్తా విద్యార్థులకు సాయంకాలం స్టడి అవర్స్ కోసం తన సొంత ఖర్చులతో దాదాపు నెల రోజులకు సరిపడా స్నాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ చాందీ కుమారి మాట్లాడుతూ విద్యార్థులు శారీరిక దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందము తదితరులు పాల్గొన్నారు.

# గాంధీలో ఇన్ఫెక్షన్ కంట్రోల్‌కు ప్రత్యేక కార్యాచరణ

**సికింద్రాబాద్, డిసెంబర్ 03 ( సిద్దిపేట పవర్ ) :**

సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఇన్ఫెక్షన్ల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నట్లు సూపరింటెండెంట్ ప్రొఫెసర్ వాణి, పబ్లిక్ హెల్త్ మేనేజ్‌మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ సతీష్ బీ కైపిల్యవర్ తెలిపారు. బుధవారం ఆసుపత్రి సెమినార్ హాలులో జరిగిన హెచ్ఐసీసీ సమావేశంలో వారు నర్సింగ్ సిబ్బందికి ఇన్ఫెక్షన్ కంట్రోల్‌పై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కొత్త ఇన్ఫెక్షన్లు, జాగ్రత్తలు, ట్రైనింగ్ క్యాలెండర్, వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై డాక్టర్ సతీష్ అవగాహన కల్పించారు. ఆసుపత్రిలో అన్ని విభాగాల్లో ఇన్ఫెక్షన్లు అదుపులో ఉన్నాయని, మరింత మెరుగైన సేవలకు కృషి చేస్తున్నామని సూపరింటెండెంట్ డా.వాణి చెప్పారు.ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై డాక్టర్ పూజిత పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆర్ఎంఓ-1 శేషాద్రి, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్లు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# పీర్లపల్లి అభివృద్దే నా ధ్యేయం

- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కటికల ఓంప్రకాష్
- నేను మీ బిడ్డను నాకు మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వాదించండి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం పీర్లపల్లి గ్రామ కాంగ్రెస్ అభ్యర్థి కటికల ఓంప్రకాష్ గ్రామ అభివృద్దే నా ధ్యేయమని గ్రామాన్ని జిల్లాలోనే ఉత్తమ స్థానంలో నిలుపుతానని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఓంప్రకాష్ మాట్లాడుతూ పీర్లపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామ అభివృద్దే నా దేయం అని గ్రామాన్ని జిల్లాల్లోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేసి చూపిస్తానని మీ కుటుంబం లో సభ్యునిగా ఒక కొడుకుగా ఒక తమ్మునిగా పెద్ద కొడుకుగా అన్న తమ్ముళ్లకు అక్క చెల్లమ్మలకు యువతకు సేవకునిగా పని చేస్తానని గ్రామ అన్ని సమస్యలు పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కాబట్టి మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి ఆశీర్వదిస్తూ గెలిపిస్తారని కోరారు.

